# 10వతరగతి తెలుగు మోడల్‌పేపరు-1,వి.టి.వి.ఆచార్యులు,9394827025,2012-13

1. క్రింది పద్యములలో **ఒకదానికి** ప్రతిపదార్ధమువ్రాయుము? -------------------------------- 4మా

1.ఆకాశమ్మది చీకటిల్లు శశితారార్కావళుల్ మిణ్గురుల్
లోకంబియ్యదిచీకటింటిపరదాలోదాగు మృత్పిండమిం
దా కల్పింపగజూచెదేల పరిహాసార్థమ్మొ దీపావళీ
ప్రాకారమ్ములు తామశీధరణి కంపంబల్లదే వచ్చెడిన్

2.తమయుదకమ్ములన్నదులుత్రావవు స్వీయఫలంబులెల్ల వృ
క్షములుభుజింపవ వభ్రములు సశ్యములందినవట్లుగా మహో
త్తమపూరుషార్జితంబయిన ద్రవ్యమహర్నిశమున్ బరోపకా
రమునకె యౌనుసుమ్ము రఘురామ దయాహృదయాశుభోదయా

2)కింది పద్యములలో **ఒకదానికి** భావమువ్రాయుము? ---------------------------------------------------2మా

3. వెచ్చదనములేని వేఱ్ఱిదీపమ్ముల
పెట్టదలచెదేల పిచ్చిదాన
వర్షధారవోలె వచ్చు చీకట్లలో
మట్టిదివ్వె నిలుచుమాటకల్ల

4. బిలముసొచ్చితిమేని నందెలుక జంపు
నిందయుండితిమేని దానేర్చు అగ్ని
యెలుకచే జచ్చుటకంటె నీజ్వలనశిఖల
గ్రాగి పుణ్యలోకములగాంతుమేము

3)కింది పద్య సందర్భములలో **ఒకదానికి** సమాధానమువ్రాయుము. ------------------------------------- 2మా

5.సమస్తప్రాణిబాధకంబై పేర్చెన్

6.కాలమ్మలో వింతకనకాభిషేకంబు

కింది గద్య సందర్భములలో **ఒకదానికి** సమాధానమువ్రాయుము. ----------------------------------2మా

7.ఈప్రేమను నమ్మాలో నమ్మరాదో అతనికి తెలియలేదు.

8.నాతో ఇన్నిబేరాలులేవు

కిందివానిలో **ఒకపద్యమును** పాదభంగములేకుండ పూరింపుము. ---------------------------------------2మా

9.ఎవరోమోక్షమునిచ్చువారలని---------------బుట్టిలేడెవ్వడున్

10.కానుగచెట్లనీడల-----------------------విభావిభవాభిరామవై

కింది పద్య ప్రశ్నలలో **రెండింటికి** సమాధానమువ్రాయుము. -------------------------------------------- 4×2=8

11 .స్ట్రీట్ చిల్డ్రన్ ద్వార కవి అందించే సందేశం?

12.గాంధీమహాత్ముడు జాతికిచ్చిన సందేశం?

13.జరిత మాతృవేదన వివరించండి?

కింది గద్య ప్రశ్నలలో **రెండింటికి** సమాధానములువ్రాయుము. -------------------------------------------- 4×2=8

14. బొండుమల్లెలు కథనువ్రాయుము?

15.అంబేద్కర్ పఠనాభిలాష-పుస్తకసేకరణాభిషలను వివరిచండి?

16.వదరుబోతు-సాక్షి వ్యాసాలతారతమ్యం?

కింది ప్రక్రియలలో **ఒకదానిని** గూర్చివ్రాయుము? -----------------------------------------2మా

17.ప్రబంధకవిత 18.గల్పిక

10వతరగతి,తెలుగుబిట్‌పేపరు--1,మార్కులు-20,

కిందిపద్య పాఠ్యాంశ కవులలో ఒకరిని గూర్చి వ్రాయుము?------------------------------------------------------1మా

1.ఎఱ్ఱన 2.పోతులూరి వీరబ్రహ్మం

కిందిగద్య పాఠ్యాంశ రచయితలలో ఒకరిని గూర్చి వ్రాయుము?---------------------------------------------------1మా

3.స్థానంనరశింహారావు 4.బోయి విజయభారతి

కిందిపద్య పాఠ్యాంశాలలో ఒకదానికి నేపథ్యం వ్రాయుము?-----------------------------------------------------1మా

5.తామసి 6.సుభాషితాలు

కింది గద్య పాఠ్యాంశాలలో ఒకదానికి నేపథ్యం వ్రాయుము?----------------------------------------------------1మా

7.రంగస్థలంపై సమయస్ఫూర్తి 8.అంబద్కర్ వ్యక్తిత్వం

కింది పాత్రలలో ఒకదానికి స్వభావము వ్రాయుము?-----------------------------------------------------------------1మా

9.లక్ష్మీబాయితండ్రి 10.యువకుడు

కింది వానిలో ఒకదానికి పర్యాయపదాలు వ్రాయుము?----------------------------------------------------------1మా

11.సముద్రము 12.అర్థాంగి

కింది వానిలో ఒకదానికి వ్యుత్పత్యర్థము వ్రాయుము?-----------------------------------------------------------1మా

13.పుత్రుడు 14.కూలంకష

కింది వానిలో ఒకదానికి అర్థము వ్రాయుము?-----------------------------------------------------------------1మా

15.కులిశము 16.తంత్రము

కింది వానిలో ఒకదానికి నానార్థాలు వ్రాయుము?--------------------------------------------------------------1మా

17.ధర 18.ధాత

కింది వానిలో ఒక విగ్రహవాక్యాన్ని సమాసంగా వ్రాయుము?----------------------------------------------------1మా

19. అహ్నముమధ్యభాగము 20.నలుగైన ముఖాలు

కింది వానిలో ఒక సమాసానికి ఉదాహరణ వ్రాయుము?------------------------------------------------------1మా

21.తృతీయాతత్పురుష 22.నైతత్పురుష

కింది వానిలో ఒక దానికి సంధి విడదీసి వ్రాయుము?-------------------------------------------------------1మా

23.మనుమరాలు 24.భువనైక

కింది వానిలో ఒక దానికి సంధి కార్యము వ్రాయుము?-----------------------------------------------------1మా

25.అతడట్లు 26.ఔరౌర

కింది వానిలో ఒక దానికి వికృతి వ్రాయుము?-----------------------------------------------------------------1మా

27.అగ్ని 28.పురము

కింది వానిలో ఒక దానికి ప్రకృతి వ్రాయుము?-----------------------------------------------------------------1మా

29.దయ్యము 30.పున్నెము

కింది పద్యపాదమునకు గురు,లఘువులుగుర్తించి,గణవిభజనచేయుము?----------------------------------------1 మా

31. అటచనిగాంచె భూమిసురుడంబర చుంబి శిరస్సరుఝ్ఝరీ

కింది వానిలో ఒక పద్యానికి ఛందోలక్షణం వ్రాయుము?-----------------------------------------------------2మా

32.శార్దులం 33.కందము

కింది వానిలో ఒక పద్యపాదంలోని అలంకారమును గుర్తించి, వ్రాయుము?----------------------------------------1.మా

34. రుద్రమ చండీశ్వరి జలజలా పారించె శాత్రవుల రక్తము చడనిశలయేరులా

కింది వానిలో ఒక అలంకార లక్షణమును వ్రాయుము?-------------------------------------------------------1.మా

35.ఉపమ 36.ఉత్ప్రేక్ష

## 10వతరగతి,తెలుగుపేపరు--2,2011--2012

**మొదటిభాగము**

1) కిందిప్రశ్నలలో ఒకదానికి 15వాక్యాలకు మించకుండ సమాధానముప్రాయుము?-----------------------------5మా

1.పార్వతీశం నవల ఆధారంగ పారంపతీశం వ్యక్తిత్వం వివరించండి?

2.చెన్నపట్టణంలోపార్వతీశం అనుభవాలు?

2) కిందివాటిలో ఒక పాత్ర స్వభావమును 6వాక్యాలకు మించకుండ సమాధానము ప్రాయుము?------------------3మా

3.పార్వతీశం తండ్రి

4.థామస్‌కుక్ కంపెనీ బంట్రోతు

3)కిందివాటిలో ఒక సన్నివేశంద్వార నీవు ఏమితెలుసుకున్నావో6వాక్యాలకు మించకుండ ప్రాయుము?----------------3మా

5.పార్వతీశం నిడదవోలులో రైలు ఎక్కిన సన్నివేశంద్వారనీవుఏమి గ్రహించావో ప్రాయుము.

6.కొలంబొ ఓడలో పార్వతీశం పరిస్థితినిబట్టి నీవుఏమిగ్రహిచావో ప్రాయుము.

**రెండవభాగము**

4) కింది సన్నివేశాలలో నీవుప్రత్యక్ష భాగస్వామివి అయితే ఏమిచేస్తావో6వాక్యాలకు మించకుండ ప్రాయుము?-----------3మా

7.చెన్నపట్టణం మంగలిషాపులో పార్వతీశం స్థానంలో నీవుఉంటే ఏమిచేస్తావు?

8 తండ్రికి ఉత్తరంప్రాసిన పార్వతీశంస్థానంలో నీవుఉంటే ఏమిచేస్తావు?

5)కింది సంఘటనలలో ఒకదానిని ఆరువాక్యాలకు మించకుడ పూరించుము?-------------------------------------3మా

9.రైలు ఆగీ ఆగడంతోనె వందముదికూలీలుసామానుఏమన్నా ఉదా అంటూ----------------తిన్నగాబంట్ల దగ్గరకి తీసుకెళ్ళి దిసాడు

10.వాటి ఇష్టంవచ్చినట్లు సబ్బునురగ నాముఖాన్ని అరచేతి దళసరిని-------------------సబ్బు విశేషమో కతి విశేషమో తెలియలేదు

6) కింది వాటిలో ఒక అంశంపై 15 వాక్యాలకుమించకుండ వ్యాసంప్రాయండి?----------------------------5మా

11.గ్రంథాలయాలు 12. తెలుగు మహాసభలు-విశిష్టత 13.విద్యార్థులు-సంఘసేవ

7) కింది వాటిలో ఒక అంశంపై లేఖప్రాయుము ?---------------------------------------------------5మా

14.మీపాఠశాలలో జరిగిన తెలుగు మాసోత్సవాలను గూర్చి మిత్రునకులేఖ ప్రాయుము.

15.నీవిద్యా అభివృధిని గూర్చి నీతండ్రికి లేఖ ప్రాయుము.

16.మీపాఠశాలలో సరియైనవసతులులేవు.దీనిపై మీపాఠశాలయాజమాన్యానికి లేఖప్రాయుము.

8) కింది జాతీయాలలో మూడింటిని స్వంతవాక్యాలలో ప్రాయుము.-----------------------------------------3మా

17.అట్టుడికినట్లు 18.ఆపాదమస్తకం 19.పుస్తకాలపురుగు 20.కళ్ళుకాయలుకాయు 21.కాలక్షేపం.

## **10వతరగతి,తెలుగుపేపరు--2,పార్ట్-బి**

కింది గద్యభాగమును చదివి,కింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.-------------------------------------4మా

కవిత్వానికి లేని కొత్తసమస్య ఇప్పుడుతలత్తింది.కవిత్వానికిఛందస్సు అవసరమా ?అనవసరమా? ఛందస్సుఅంటే గణ,యతి, ప్రాసలతోనిబధమైన పద్యనియమావళి.,అనిఅప్పకవీయమూ,తదితరగ్రంధాలలో ఉన్నది.నన్నయమొదలు తిరుపతి వెంకటకవుల వరకు పండితకవులు అనువదిచింది.భావకవులు గేయఛందస్సులను అనువదించినా,ఛందస్సులను తిరస్కరిచలేదు.

ప్రశ్నలు-

1.ఛందస్సు అనగా ఏమి?

2.గేయఛందస్సులను అనువదించినది ఎవరు?

3.ఇప్పుడు తలెత్తిన సమస్య ఏది?

4.ఆదికవి ఎవరు?

కింది పద్యమును చదివి,కింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.-------------------------------------4మా

రాజుచేతికత్తి రక్తంబువర్షించు
సుకవిచేతికలము సుధలు కురియు
ఆతడేలగలడు యావత్ప్రపంచంబు
ఈతడేలగలుగు నిహము పరము

ప్రశ్నలు

5.రక్తాన్ని వర్షించేది ఏది?

6.సుధలుకురియునదేది?

7.యావత్ప్రపంచాన్ని పరిపాలించేది ఎవరు?

8.ఈపద్యానికి శీర్షిక నిర్ణయించుము?

క్రిందివాక్యాలను ఆధునిక వచనములోనికి మార్చుము.----------------------------------------------------------2మా

9.ఇందయుండిన అగ్ని భయంబు సంశయ యుతంబు.

10.ఈపద్యమునుమరలచదివి,దళమును ఉంచుము.

క్రిందివాక్యాలలోక్రియను మార్చి వ్యతిరేకార్ధకవాక్యాన్నివ్రాయుము--------------------------------------------------2మా

11.నేను బాగాచదవను.

12రాముడుఅడవులకు వెళ్ళెను.

క్రింది ప్రత్యక్ష కధనాన్ని పరోక్ష కధనంలోనికి మార్చుము?---------------------------------------------------------2మా

13.''నేను శారదానికేతనంలో చేరాను''అని లక్ష్మీబాయి అన్నది.

క్రింది గీతగీసినమాటను ప్రధానంచేస్తూ వాక్యాన్ని తిరిగి వ్రాయండి?-------------------------------------------1మా

14.**<u>ఆపధర్మంగా</u>** చంద్రమతివేషం ధరిచవలసి వచ్చింది.

కింది కర్తరివాక్యాన్ని కర్మణివాక్యంగామార్చండి--------------------------------------------------------------------1మా

15.కవిత్రయం మహాభారతాన్ని అనువదించారు.

కిందిసామాన్యవాక్యాలను సంశ్లిష్ట వాక్యంగామార్చండి----------------------------------------------------------1మా

16.అంబేద్కర్ లండన్ వెళ్ళాడు.అంబేద్కర్ పుస్తకాలు కొన్నాడు.

కిందిసామాన్యవాక్యాలను సంయుక్త వాక్యంగామార్చండి--------------------------------------------------------1మా

17.రవి బాగాచదివాడు.రవి పరీక్షలో ఉత్తీర్ణు డైనాడు.

కింది జాతీయాలలో రెండింటిని వివరిచండి.----------------------------------------------------------------------2మా

18పుస్తకాలపురుగు. 19.కళ్ళు కాయలుకాయు 20.వేలెత్తిచూపు.